



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026


# బడ్జెట్ అంచనాల ప్రతిపాదన....

- 2026, 27 సంవత్సరానికి... 181 కోట్ల 99 లక్షల 50 వేలు...
- పాలక వర్గ సభ్యులకు....అధికారులకు అభినందనలు....
- సాధారణ బడ్జెట్లో 10 శాతం .... హరిత బడ్జెట్ కు 5.29 కోట్లు.....
- మొత్తం సాధారణ వ్యయం 52.93 కోట్లు...
- మౌలిక వసతుల అభివృద్ధికి 2.73 కోట్లు...



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సిద్దిపేట పురపాలక సంఘం 2026-27 సంవత్సరంకు గాను మొత్తం బడ్జెట్ 181.99 కోట్ల 50 వేలు నిర్ణయించడం జరిగింది. గురువారం రోజున సిద్దిపేట పురపాలక సంఘం లో జరిగిన బడ్జెట్ సమావేశాలకు జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ

మిగతా 2 లో..

## కేంద్ర మంత్రి కలిసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, చైర్మన్ నాగేష్ శెట్కార్

**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**



ఢిల్లీలోని కేంద్ర రహదారి మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గాడ్కరి కార్యాలయంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ,నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే 161(డీ) నిజాంపేట్ నారాయణఖేడ్ మీదుగా కర్ణాటక

మిగతా 2 లో..

## విద్యా ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



2 లో..

## డిల్లీ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో సమావేశమైన టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

4 లో..

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

### మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ మెజర్ న్యూస్ ప్రతినిధి....**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ

మిగతా 2 లో..

# ఆరోగ్య మెదక్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా విస్తృత తనిఖీలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి మేజర్ న్యూస్ / రామాయంపేట మేజర్ న్యూస్**



అర్ధరాత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వైద్యశాలలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు రాత్రి 12 గంటల సమయంలో రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు .అర్ధరాత్రి 12 గంటల సమయంలో రామాయణపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించగా నైట్ డ్యూటీ లో ఉండాల్సిన డాక్టర్లు, నర్సులు పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ఎమర్జెన్సీ కేసుల వివరాలు, ఆస్పత్రి పనితీరు సుదీర్ఘంగా పరిశీలించారు అనంతరం సుమారు ఒంటిగంట ప్రాంతంలో తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి అప్పుడే ప్రమాదవశాత్తు గాయాలతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న రోగి తో మాట్లాడటం జరిగింది .ఆసుపత్రులలో ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి విభాగాలను పరిశీలించడం జరిగింది విధులలో ఉండాల్సిన డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల హర్ష

మిగతా 2 లో..

## మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

- స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా అధికారులు



2 లో..

# బడ్జెట్ అంచనాల ప్రతిపాదన....





(మొదటి పేజీ తరువాయి..)

సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మరియు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్రావ్ బడ్జెట్ ప్రసంగము చేయగా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆమోదించడం జరిగింది. 2026-2027 సంవత్సరానికి సంబందించిన 181.99 కోట్ల 50 వేల అంచనాల బడ్జెట్ ను మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు సమావేశ మందిరంలో ప్రవేశపెట్టగా పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలియజేసారు. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు కాగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు అంచనాల వ్యయం 181 కోట్ల 93 లక్షలు. మిగులు వ్యయం 6.10 లక్షలు. మొత్తము సాధారణ ఆదాయం 52.96 కోట్లుగా కేటాయించారు. మొత్తము సాధారణ వ్యయం 52. 93 కోట్లుగా కేటాయించారు. సాధారణ వ్యయములో 1/3 వంతు వెనుకబడిన మురికివాడల, విలీన గ్రామాలు మొదలగు మౌళిక వసతుల అభివృద్ధికి 2.73 కోట్లు కేటయించారు. మొత్తము సాధారణ బడ్జెట్ లో 10 శాతం హరిత బడ్జెట్ కు 5.29 కోట్లు కేటయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి సాధారణ ఆదాయం ఇతరత్ర మార్గాల ద్వారా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలను బడ్జెట్ లో సంపూర్ణంగా వివరించారు. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు నిర్ణయించడం జరిగిందని దీని ఆమోద నిమిత్తం ప్రభుత్వనికి ప్రతిపాదనలు అందించనున్నట్లు తెలిపారు. వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిశీదకు సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ ,పాలకవర్గం సభ్యులకు మరియు అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి..)

భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ ను, ఇంటర్ విద్యార్థి గారిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ ఓ భుజంగరావు, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్:

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రవ్యాప్తంగా 45 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ చేస్తూ చీఫ్ సెక్రటరీ కె. రామ్ కిషన్ రావు జీవో ఎం .ఎస్. నెం.290 తేదీ 25.02.2026 నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మెదక్ కలెక్టర్ గా పనిచేస్తున్న రాహుల్ రాజ్ స్పెషల్ కమిషనర్ కో ఆపరేటివ్ సహకార రిజిస్ట్రేషన్ శాఖకు బదిలీ అయ్యారు. మెదక్ జిల్లా కలెక్టర్ గా ప్రతిమ సింగ్ (2019) బదిలీపై రావడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం మెదక్ అడిషనల్ కలెక్టర్ గా పనిచేసిన ప్రతిమాసింగ్ మళ్లీ మెదక్ జిల్లా కలెక్టర్ గా రావడం విశేషం. ఇదివరకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు

## విద్యా ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమాసింగ్

**రామాయంపేట మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతి మా సింగ్ గారిని టిఆర్టీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఎమ్ ప్రణీద్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కి నర్సింగ రావు మరియు నాయకులు బి మల్లేశం, పి మధుసూదన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో నూతన కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని వ్యాఖ్యానించారు. బడుగు బలహీన వర్గాల మరియు పేద పిల్లల అభ్యున్నతి జరగాలంటే ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని, అందుకోసం జిల్లాలోని ఉపాధ్యాయులంతా కట్టుబడి పని చేయాలని వారు గుర్తు చేశారు. విద్యాభివృద్ధి కోసం తన మొదటి ప్రాధాన్యతను ఇస్తూ, అందుకోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

# ఆరోగ్య మెదక్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా విస్తృత తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్త చేశారు. రాత్రి రెండు గంటల సమయంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని అన్ని విభాగాలు పరిశీలించి, డెలివరీ కేసులను వాకబు చేసి ,ఒక డెలివరీ కేసు సంబంధించి మంచి చికిత్స అందించాలి సిబ్బందికి సూచించారు. అనంతరం కౌడిపల్లి కి పి హెచ్ సి కి చేరుకొని విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఉన్నారా లేరా అని ఆరా తీశారు. అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలో అన్ని వైద్య శాలల్లో డాక్టర్, స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది అందరూ విధుల్లో నిమగ్నం అయినందున హర్షం వ్యక్తం చేస్తూ ..జిల్లాలో వైద్య సేవలు గతంలో కంటే చాలా మెరుగైనవని సంతోషం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో ,సెలవు రోజుల్లో,పండుగ పూట కూడా ఎప్పుడూ ఆకస్మిక తనిఖీ చేసిన కూడా ఆరోజు విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది విధుల్లో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తి తో ఇంకా మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య మెదక్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా విస్తృత తనిఖీలు





## కేంద్ర మంత్రి కలిసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, చైర్మన్ నాగేష్ శెట్కార్

(మొదటి పేజీ తరువాయి..)

సరిహద్దు వరకు రే20 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు కొనసాగుతున్న విషయంపై మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కర్ణాటక బోర్డర్ నుండి బీదర్ వరకు మిగిలిన 8 కిలోమీటర్ల రహదారికి కూడా నిధులు మంజూరు చేసి,161(డీ) హైవేతో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక నూతన నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్రం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తదితరు నాయకులు పాల్గొన్నారు

# ఆమీన్ పూర్ లో భూముల మాఫియా రాజ్యం... చర్యలు ఎక్కడ...?

**పత్రాల్లో ప్రభుత్వం... నేలపై కబ్జాదారులే...**
**కర్పూరంల ప్రభుత్వ స్థలాలు కరిగిపోతుంటే... స్పందించని ఉన్నతాధికారులు...**
**సర్వేయర్ల మాయాజాలంతో... ప్రభుత్వ భూములు మాయం...**
**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన.... మాజీ వైస్ ఎంపీపీ...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను అక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ మాజీ వైస్ ఎంపీపీ కోకల శ్రీనివాస్ గురువారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీరంగూడ లోని ప్రసిద్ధ శంభుని గుడి సమీపంలోని సర్వే నంబర్ 783 లో సుమారు 20 గుంటలు, అలాగే సర్వే నంబర్ 767 లో సుమారు మూడు గుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసి అపార్ట్మెంట్స్ నిర్మిస్తున్నారు అని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ప్రభుత్వ భూములను వెంటనే రక్షించకపోతే కర్పూరంల కరిగిపోతాయని ఆయన తెలిపారు.;హ కబ్జాలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ స్థలాల సర్వే చేసి హద్దులు స్పష్టంగా నిర్ణయించే సర్వేయర్లు తప్పుడు సర్వేలు చేసి ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పజెప్పుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే అమీన్పూర్ సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, భాస్కర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# సీఐని కలిసిన వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు



**జహీరాబాద్, మెజర్ న్యూస్ :**

వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ సిఐ శివలింగంను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు కోశాధికారి పోలీస్ సంతోష్ కుమార్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు ఆగూర్ శివరాజ్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, గౌరవ సలహాదారు అనిమిశెట్టి జయప్రకాష్, కార్యదర్శి బండి శ్రీనివాస్, అందోల్ డివిజన్ అధ్యక్షులు పట్లోళ్ల అశోక్, సంగారెడ్డి తాలూకా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, సదాశివపేట మండల అధ్యక్షులు పట్లోళ్ల నాగేశ్వర్, మహిళా గౌరవ అధ్యక్షురాలు అరుణ కౌలాస్ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గౌ్రెగట్టు శారద, అన్నపూర్ణ, కౌలాస్ ప్రకాష్, కౌలాసు ఉదయ్ కుమార్, దిగ్వాల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# లింగాయత్ కౌన్సిలర్లకు ఘన సన్మానం



**జిల్లా అధ్యక్షులు నర్సింలు**

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన వీరశైలింగాయత్ కౌన్సిలర్లు కాట ప్రవంతి కిరణ్, శేరి అన్నపూర్ణ అశోక్, మజ్జిగ సుజాత విశ్వేశ్వర్ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ వీరశైవ లింగాయతులు ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, కోశాధికారి పోలీస్ సంతోష్ కుమార్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు ఆగూర్ శివరాజ్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, గౌరవ సలహాదారు అనిమిశెట్టి జయప్రకాష్, కార్యదర్శి బండి శ్రీనివాస్, అందోల్ డివిజన్ అధ్యక్షులు పట్లోళ్ల అశోక్, సంగారెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, సదాశివపేట మండల అధ్యక్షులు పట్లోళ్ల నాగేశ్వర్, మహిళా గౌరవ అధ్యక్షురాలు అరుణ కౌలాస్, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గౌ్రెగట్టు శారద, అన్నపూర్ణ, కౌలాస్ ప్రకాష్ , కౌలాసు ఉదయ్ కుమార్ , దిగ్వాల్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహా ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని గోవింద్ పూర్ గ్రామంలోని శివాలయంలో విగ్రహా ప్రతిష్టాపన సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజి చెర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.వెంకట్, మాజీ సర్పంచ్ లు శంకర్, జి.నర్సింలు,బి.చెంద్రయ్య, ఎన్.భూమ్ రెడ్డి, వీరిశెట్టి, చెంగల్ జైపాల్, విశ్వనాథ్, జి.రాజు, పి.నారాయణ, యం.విష్ణువర్ధన్ రెడ్డి, యస్. రాజు, ఏ.నర్సింలు, జి.అంజన్న, మారుతి, జి.రాములు, జి.రాజు, ఏ.జగన్, శ్రీనివాస్, హన్మంత్ యస్.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాలు మరువలేనివి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్ మల్కా పురం శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని హోతి (బి) గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దాసరి మచ్చేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుడు సిరిసిగా లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించి వారి తల్లిదండ్రులను కుటుంబ సభ్యులు సిరిసిగా జగన్, సిరిసిగా శ్రీనివాస్ లను సన్మానించిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు విజయ్ కుమార్, పెంటా రెడ్డి, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడం పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి ఝరా సంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ కేతకి ఆలయ టెంపుల్ చైర్మన్ నర్సింహా గౌడ్, సర్పంచులు గోవర్ధన్ రెడ్డి, భీంరావ్, శ్రీనివాస్, అరుణ్ కుమార్ మాజీ సర్పంచులు జగదీశ్, చిన్న రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కరుణ్ రాజ్, మండల బిసి, ఎస్టీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్ ,హీరు రాథోడ్ హోతి (బి) గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ పటేల్, ఉప సర్పంచ్ నాగ లక్ష్మి విష్ణు, నాయకులు ప్రసాద్, రవి, మహమూద్ సాబ్, ప్రభు, ఖలీల్, సాలోమన్, కుమార్, రాజేందర్, చింటూ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రహదారి భద్రతా పై అవగాహన పెంపొందించుకోవాలి.

## మండల విద్యాధికారి శంకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

గురువారం రోజున సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో విద్యార్థుల భద్రత, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుటకు "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని స్థానిక సీఐ డి.వెంకటేష్ నిర్వహించడం జరిగిందని మండల విద్యా అధికారి ఎన్ శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ముందు గా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రహదారి నియమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, జాగ్రత్తగా ప్రయాణించే విధానాలు వంటి అంశాలపై అవగాహన, అదనంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక చర్చలు, ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించబడతాయని,విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న వయస్సులోనే రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామకోటయ్య, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



# డిల్లీ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో సమావేశమైన టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

గురువారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఖాళీ ఐన రాజ్యసభ స్థానాలు గురించి చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని కోరారు.రాహుల్ గాంధీనీ, మల్లికార్జున్ ఖర్గేనీ కలవడానికి ఢిల్లీ వచ్చినా రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉండడంతోమల్లికార్జున ఖర్గే ని కలిసి హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని కోరారు. వారికి రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరారు. జెట్టి కుసుమ కుమార్ యూత్ కాంగ్రెస్ లీడర్ , స్టూడెంట్ లీడర్ కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నాడు.. కమ్మ నాయకుడుగా అవకాశం ఇవ్వాలని కోరారు. జెట్టి కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్, వల్ల కుటుంబం నుంచి అందరు కాంగ్రెస్ లోనే ఉన్నారు. హనుమంతరావు తెలంగాణలో అనేక ముఖ్యమంత్రులతో పని చేశారు , మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారు. రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ ఆయనకు అవకాశాలు ఇచ్చారు. వయసులో పెద్ద వ్యక్తి చురుకైన వ్యక్తి కాబట్టి మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఖర్గే కమిటీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తాం అని జగ్గారెడ్డి అన్నారు.

# విద్యార్థులు ఏలాంటి భయం తడబాటు లేకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయండి.

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మంగళవారం నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ సలావుద్దీన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకొని అధైర్యం పడక ఆత్మవిశ్వాసంతో తడబాటు లేకుండా కష్టపడి చదివిన దాన్ని నెమరేసుకుని ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదివి ప్రతి ప్రశ్నకు జ్ఞానం జ్ఞాపక శక్తి తో తప్పులు లేకుండా మంచి చేతి వ్రాత తో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత మార్కులు సాధించాలని తెలిపారు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మీ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చి వారి కలలను,మీ కలలను సాకారం చేయాలని కోరారు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ కళాశాలకు తమకు విద్య బుద్దులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ లో స్వయం పరిపాలన దినోత్సవం

**అందోల్ మేజర్ న్యూస్ :**




జోగిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కగా విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్గా కృష్ణ చైతన్య, డీఈవోగా సంబు సాత్విక్, డిప్యూటీ డిఈఓ గా జేయస్ జరద్ రాజు, ఎంఈఓ గా రాంచరణ్, హెడ్మాస్టర్ గా ప్రద్యుమ్నా, ఎన్సిసి ఆఫీసర్గా సిహెచ్ అన్వేష్, రామ్ చరణ్, శ్రీరామ్, హేమంత్ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా , జె చరణ్ ,శ్రీశైలం, మహేష్ వరుణ్ సండే వినయ్, ఆకాష్ నర్సింలు విగ్నేష్ చారి, అబ్దుల్ హసీఫ్ మల్లేశం ఉదయ్ మహేష్ అరుణ్ కుమార్ హమీద్ హర్షద్ హర్షిత్ అజయ్ జగన్ బి అజయ్ అనిరుద్ ఎన్ అఖిల్ పి మహేష్ జి సంజయ్ సిహెచ్ మల్లికార్జున్ ఆర్ శివ ప్రసాద్ పి శివకుమార్ ఓ వరుణ్ తేజ్ ఎం సాయి కృష్ణ ఎం వరుణ్ సందేశ్ బి ఆకాష్ మహేందర్ మొదలగువారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చక్కటి విద్యా బోధన చేసినటువంటి విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం నరేష్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు మాణయ్య, మిగతా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బహుమతులను అందించి విద్యార్థులను అభినందించారు.

# మండల అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

గురువారం గచ్చిబౌలి, హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులును సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు. అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని వారికి సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జోగినాథ్ కూడా పాల్గొన్నారు.

# రాగం అనిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పులిమామిడి దంపతులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో తన సోదరుడు రాగం అనిల్ పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి మమత రాజు దంపతులు కేక్ కట్ చేహించి, శాలువాతో ఘనంగా సన్మానించి రాగం అనిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ మా అనిల్ ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వారి కుటుంబ సభ్యులందరూ బాగుండాలాని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు గుణాకర్, అఖిల్, మనోజ్, మాధవి, లక్ష్మీ, శశికళ, రాణి, చిన్న (ఆనంద్ ), రాము, మలాన్, సోమ శంకర్ మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన కూన వనిత సంతోష్

## కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా కూన వనిత సంతోష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. చైర్మన్ ఛాంబర్ లో పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి కుర్చీలో ఆసీనులు అయ్యారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, బ్లాక్ ప్రెసిడెంట్ రఘు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పట్టణంలోని రాజకీయ నాయకులు,పుర ప్రముఖులు,అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూన వనిత సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో చైర్మన్ పదవిని కట్టబెట్టిన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంగారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత

**సంగారెడ్డి మెగా న్యూస్ ప్రతినిధి....**

మిషన్ భగీరథ పరిధిలోసింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులు చేపడుతున్న కారణంగా 27-02-2026 (శుక్రవారం) మరియు 28-02-2026 (శనివారం) తేదీలలో నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో మునిపల్లి, కోహీర్, ఝరాసంఘం , జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్, అమీన్పూర్, పటాన్‌చెరు మున్సిపాలిటీలు మరియు మండలాల పరిధిలో నీటి సరఫరా నిలిచి పోతుందని ఆమె తెలిపారు.మరమ్మత్తు పనులు పూర్తైన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# నూతన మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

## టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**కోహీర్ మేజర్ న్యూస్ :**

నూతన మున్సిపల్ పాలక వర్గానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం అశోక్, వై చైర్మెన్ హనన్ జావిద్ లకు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన మున్సిపల్ పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ కోహీర్ పట్టణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని, పట్టణాన్ని సుందరీకరణలో నూతన పాలకవర్గం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముజఫర్ జమీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కరాటే లో కొల్చారం కస్తూరిబా పాఠశాల విద్యార్థుల ప్రతిభ



## - ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఉమారాణి

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లాకొల్చారం మండల కేంద్రం కస్తూరిబా పాఠశాలలో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటే బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ఎస్ఓ ధరణి అన్నారు. కరాటే పరీక్షలలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కరాటే పరీక్షలకు ముఖ్య అతిథిగా కొల్చారం మండలం ఎంఈఓ ఉమారాణి పాల్గొన్నారు. ఎం ఈ ఓ రాణి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరమని అన్నారు.కరాటే లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈఓ ఉమారాణి చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది.ఈ కరాటే పరీక్షలకు సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ అబ్జర్వర్లుగా నాగేందర్ దినకర్ భూపాల్ గణేష్ పాల్గొన్నారు.విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా కేజీబీవీపీ పాఠశాలలో స్థానిక కరాటే మాస్టర్ మల్లేశం వద్ద శిక్షణ పొందుచున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ ధరణి మరియు పి ఈ టి స్వప్న తదితరులుపాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై చైతన్య కిరణ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జంమ్గి (కె) చౌరస్తా వద్ద గల శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో అరివ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు రహదారి భద్రత నియమాలపై మండల ఎస్సై చైతన్య కిరణ్ మరియు సిబ్బంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు,ఈ సందర్భంగా ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా చూసే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అందరూ ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని వాహన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని బైక్ నడిపేవారు హెల్మెట్, కారు,ఇతర వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే చరవాణిలో మాట్లాడుతూ మరియు వేగంగా వాహనాలు నడపొద్దని మీ తల్లిదండ్రులకు తెలిసిన వారికి అర్థం అయ్యేల చెప్పాలని మీరు కూడా ఇలాంటి విషయాలు తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు,అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్,పాదచారుల భద్రత,రోడ్డు దాటే విధానం,అండర్ ఏజ్ డ్రైవింగ్ ప్రమాదాలు వంటి అంశాలను వివరించారు.ఈయొక్క కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు



**పుల్కల్ మేజర్ న్యూస్;**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా మండల కేంద్రమైన పుల్కల్లో కంకోల్ మీనా భరత్ కట్టుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంను మండల కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్లు ,కలిసి ప్రారంభించడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సాయం చేస్తున్నందున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మేలు జరుగుతుందని ఇల్లు కట్టుకోవాలని అనుకున్న బీద వారి కల నెరవేరుతుంది అని కంకోల్ మీనా భరత్ అన్నారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ పాస్టర్ ఇమ్మానెల్, కమ్మకోల్ ప్రభాకర్, సదానందం, ఎర్రోళ్ల పోచయ్య , రంజిత్, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

## హాజరు శాతం 98.03% నమోదు

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు.మొత్తం 15,515 మంది విద్యార్థులకు గాను 15,209 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 14,296 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 913 మంది విద్యార్థులు హాజరైనారని తెలిపారు.మొత్తం 306 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, అందులో జనరల్ కోర్సుకు చెందిన 259 మంది, వృత్తి కోర్సుకు చెందిన 47 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం హాజరు శాతం 98.03% నమోదైందనీ,ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 5 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 14 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర ప్రారంభం

**విశ్వకర్మల సమస్యలు ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లేందుకు కదిలిన చైతన్య రథం**

**అంతారం నుండి మంచిర్యాలకు బయలుదేరిన చైతన్య రథయాత్ర**

**33 జిల్లాల్లో తిరగనున్న చైతన్య రథం**

**ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి**



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అంతారం గ్రామంలో ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర కార్యక్రమశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర మనుమయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, చిలిప్ చెడు ఎస్ఐ నర్సింలు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన విశ్వకర్మలు కొన్ని వందల సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు గతంలో ఎంతోమంది నాయకులు, విశ్వకర్మ పెద్దలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఏనాడు వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. విశ్వకర్మ జాతి కోసం గత పదిహేళ్లుగా ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ప్రారంభించి విశ్వకర్మ జాతీయుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారు మన జాతిలో జన్మించడం విశ్వకర్మ జాతి చేసుకున్న అదృష్టమని అన్నారు. అనంతరం కొండోజు నరసింహ చారి, మాట్లాడుతూ విశ్వకర్మ జాతి కోసం విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇట్టి చైతన్య యాత్ర ని 33 జిల్లాల్లో తిప్పుతూ ప్రతి జిల్లాలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. 411 యాక్టులో సవరణ జరిగే వరకూ ఫారెస్ట్ అధికారులతో వడ్రంగి సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు విశ్వకర్మ దిశ దశ చైతన్యయాత్ర కొనసాగుతూనే ఉంటుందన్నారు. స్వర్ణకారుల వద్ద ఎక్కడైనా అక్రమ దొంగ బంగారం కొన్నారంటూ పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి రికవరీలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర రాష్ట్ర యువజన అధ్యక్షులు అనంతోజు నాగరాజు చారి, గంధాల శ్రీనివాస్ చారి, మేడోజు రామరాజు చారి, బిచ్చుంద స్వర్ణకార సంఘం అధ్యక్షులు కృష్ణ చారి, సుంకోజు రమేష్ చారి, కరుణాకర్ చారి, నరేందర్ చారి, సంగమేశ్వర్ చారి, శివ కుమార్ చారి, కమ్మరి కిష్టయ్య చారి, నిరంజన్ చారి, విరాట్ చారి, గోవింద్ చారి,తో పాటు గ్రామ ప్రజలు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..




## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...

**నర్సాపూర్, సూర్య మేజర్ న్యూస్**
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై రైతులకు అందించే పనిముట్లను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు గురువారం నర్సాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై లబ్దిదారులకు వ్యవసాయ సామాగ్రిని, యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి మాట్లాడుతూ. రైతులు తమ కడుపు నింపుకొని ఇతరుల కడుపు నింపే గొప్ప స్వభావం గల వారని, రైతుల కోసం ప్రభుత్వాలు ఎంత చేసిన తక్కువేనని అన్నారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలతో, లేక వర్షాలు పడకనో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తుచేశారు. రైతులను పెండ్లి చేసుకోడానికి ఎవరు ముందుకు రావడం లేదని, రైతును పెండ్లి చేసుకుంటే రూ. 10 లక్షలు డిపాజిట్ చేయాలని కేంద్ర మంత్రి శరత్ పవార్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయాధికారులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి దేవకుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, ఏడీఏ సంధ్యారాణి, ఏఓ దీపిక, ఏఈవో దుర్గప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్, సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి దామోదర్ రాజ నర్సింహ ను కలిసిన మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్లు ...

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**



మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ కౌన్సిలర్లు సరళ ఆంజనేయులు గౌడ్ నరసమ్మ అంతారం సుధీర్ గౌడ్ జరీనా బేగం ఇలియాస్ లు గురువారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి లను మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను మంత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం జింకల ప్రవీణ్ సిద్దు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ఆర్టీసీ బస్సు ప్రారంభంతో పొదలు తొలగిస్తున్న గ్రామస్తులు

**ఎమ్మెల్యే కృషితో బస్సు ప్రారంభం తో కృతజ్ఞతలు**



**రామాయంపేట మేజర్ న్యూస్ ....**
ఎట్టకేలకు ఆర్టీసీ బస్సులను పల్లెలకు ప్రారంభిస్తున్న ప్రభుత్వము. రాయిలాపూర్ బచ్చురాజుపల్లి,తిప్పనగుల్ల, కల్వకుంట, నార్లాపూర్, గ్రామాలకు ఆర్టీసీ బస్సులను శుక్రవారం నుండి ప్రారంభమవుతున్నాయని గ్రామ సర్పంచులు, షౌకత్ పల్లి సునీత బాబు,స్వప్న , మంజుల రమేషులు తెలిపారు. బస్సులు వస్తున్న ఆనందంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. బస్సులను వేయిస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సూర రాములు, రెడ్డి శెట్టి రవీందర్, మడావత్ రాజు, తిప్పనగుల్ల మాజీ సర్పంచ్ నాయిని యాదగిరి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

**రామాయంపేట మేజర్ న్యూస్ .....**



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య శుక్రవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పైన రివ్య సమావేశానికి వస్తున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ తెలిపారు. జిల్లాలో ఉన్న అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు దళిత ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులు హాజరుకావాలని వారు తెలిపారు.

# మొదటిరోజు మెకానికల్ రాజా సే ఇండియా స్టాటిక్ డైనమిక్ ఈవెంట్ల పరీక్షల నిర్వహణ...



**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**

నర్సాపూర్ పట్టణ సమీపంలోని మొదటి రోజు డివిరాజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ బాజా సే ఇండియా 2026 మొదటి రోజు ఈవెంట్ బగ్గిలలో టెక్నికల్ విశాలపై విశ్వవిద్ర స్థాయి పరిశీలనలు జరిగాయి పాజాసే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ వి మురళీకృష్ణ గారు మెదక్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ మెదక్ జిల్లా పోలీస్ ఎస్ మహేందర్ శ్రీనివాస రావులు ముఖ్యఅతిథిగా హాజరై క్ టెస్ట్ టెక్నికల్ ఇన్స్పెక్షన్ స్టాటిక్ ఈవెంట్లను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇటువంటి లో పోటీలనూ నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఇటువంటి పోటీలు మెదక్ జిల్లాలో నర్సాపూర్ పట్టణంలో బి.వి.ఆర్.టి కళాశాలలో జరగడం అభినందనీయమని ఇటువంటి పోటీలు విద్యార్థినిలకు భవిష్యత్తు దిశ నిర్దేశం ఉద్యోగ కల్పన వంటి ఖర్చులతో కూడిన పోటీలు నిర్వహిస్తున్న మేనేజ్మెంట్ గొప్పతనాన్ని మెచ్చుకున్నారు అనంతరం భాజస్తే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు జాయింట్ కన్వీనర్ డాక్టర్ వి మురళీకృష్ణ గారు మాట్లాడుతూ ఉత్కంఠ బరమైన టెక్నికల్ ఇన్స్పెక్షన్ గ్రేట్ టెస్ట్ యాక్సిల రేషన్ మరియు పుల్ వంటి డైనమిక్ పరీక్షలలో మొదటి రోజు 10 చెట్లు టెక్నికల్ ఇన్స్పెక్షన్ పూర్తి చేశారని ఆయన అన్నారు పోటీ విధానంలో మొత్తం వెయ్యి పాయింట్లు గాను స్థాటీ క్ డైనమిక్ ఈవెంట్లు నిర్వహించడం జరిగిందని ఈ పాయింట్ల ఆధారంగా తుది ఓవ రా ల్ రాకింగ్ నిర్వహించడం జరుగుతుందని మార్చ్ 2 3 తేదీలలో బీవీరాజ్ కళాశాల ఆధ్వర్యంలో హెచ్ఆర్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఇందులో భాగంగా పరిశ్రమ నిపుణులతో పరిచయాలు ఉద్యోగ అవకాశాలు స్పాట్ ఆఫర్ల వంటి విలువైన ఉద్యోగ అవకాశాలు విద్యార్థిని విద్యార్థులకు దొరుకుతాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బాలరాజ్ సుబ్రమణ్యం జాజ సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె సి ఓ రా అడ్వైజర్ భాజా సే ఇండియా లలిత ప్రణవ్ జోయల్ దామోస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ బాబా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఘనంగా బోనాల పండుగ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి లోని కల్వకుంట ఏడవ వార్డులో గురువారం బోనాల ఉత్సవం ఘనంగా జరిగింది. దుర్గమ్మ దేవాలయం కట్టి సంవత్సరం పూర్తయినందున మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిపారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం బోనాలతో ఆడపడుచులు, ఊరువాడ కదిలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. డీజే మోతలు,డప్పు చప్పుళ్లతో గ్రామమంతా మార్మోగిపోయింది. ఏడవ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ వంశీ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి దయ మా వార్డు ప్రజలందరిపై ఉండాలని మా గ్రామాన్ని చల్లగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శేఖర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు చేర్చిన అధికారులు

**గజ్వేల్ మేజర్ న్యూస్.**



తల్లిదండ్రులు మందలించారని బాలుడు ఇంట్లో నుంచి బయటకొచ్చి తప్పిపోయాడు. వివరాలలో కి వెళితే బిహార్లోని ముజఫాపూర్ ప్రాంతానికి చెందిన దంపతులు కుమారుడితో కలిసి జీవనోపాధి కోసం వచ్చి సిద్దిపేట మండలం తడకపల్లి సమీపంలోని ఓ కోళ్లఫారంలో పని చేస్తున్నారు. మూడ్రోజుల క్రితం తల్లి మందలించిందని ఇంట్లో నుంచి బయటకు వచ్చిన అతడు సిద్దిపేటలో రైలు ఎక్కి గజ్వేల్లో దిగాడు. గమనించిన రైల్వే సిబ్బంది,ప్రయాణికులు చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం ఇవ్వడంతో బాబును చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు బాలల సంక్షేమ సమితి ముందుకు తీసుకురావడం ద్వారా వారు సంబంధిత అధికారలకు ఆదేశాలివ్వడంతో పూర్తి వివరాలు సేకరించినవిదంగా బిహార్లోని ముజఫాపూర్ వారుగా నిర్ధారణ చేసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి బాలల సంక్షేమ సమితి అధికారులు విచారించి బాబును వారికి అప్పగించారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి ఇంచార్జ్ చైర్ పర్సన్ దేశబోయిని నర్సింహులు,సభ్యులు డి. అంజమ్మ, ఎస్.మంజుల, చైల్డ్ లైన్ ప్రతినిధి వినోద తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ వైద్యుల ప్రపంచ సంసిద్ధతపై ప్యానెల్ చర్చ

## థీమ్ "గ్లోబల్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ కోసం భవిష్యత్-సిద్ధంగా ఉన్న భారతీయ వైద్యులు.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మహేశ్వర మెడికల్ కాలేజీ భారతీయ వైద్యుల ప్రపంచ సంసిద్ధతపై ప్యానెల్ చర్చను నిర్వహించింది. మహేశ్వర మెడికల్ కాలేజీ తన నెలవారీ నాలెడ్జ్ సిరీస్ ప్రారంభ సెషన్‌ను 2026 ఫిబ్రవరి 26న మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు మహేశ్వర హాస్పిటల్ ఆడిటోరియంలో ప్యానెల్ చర్చగా నిర్వహించింది. ఈ కార్యక్రమం యొక్క థీమ్ "గ్లోబల్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ కోసం భవిష్యత్-సిద్ధంగా ఉన్న భారతీయ వైద్యులు". ఈ ప్యానెల్‌లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చక్రపాణి; హెల్త్‌కేర్ ఇండస్ట్రియలిస్ట్ రామచంద్ర విష్ణుభట్ల; సహారా గ్రూప్ వ్యవస్థాపకుడు ఎం శంకర్; మరియు అంతర్జాతీయ అనుభవం ఉన్న ఎంబిబిఎస్ ఎండి (కమ్యూనిటీ మెడిసిన్) మరియు ఎన్ఎంసి సభ్యుడు డాక్టర్ సంతోష్ ఉన్నారు. డాక్టర్ సంతోష్ "ఇండియన్ డాక్టర్స్ – గ్లోబల్ హెల్త్‌కేర్ బారియర్స్" పై ప్రసంగించారు, అదే సమయంలో ప్రపంచ స్థాయిలో భారతీయ వైద్యుల గర్వాన్ని కూడా నొక్కిచెప్పారు, అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు దోహదపడే వారి పెరుగుతున్న గుర్తింపు, నాయకత్వం మరియు ఆవిష్కరణలను హైలైట్ చేశారు. కార్యక్రమంలో భాగంగా, టెలిమెడిసిన్ సేవలు మరియు డిజిటల్ హెల్త్‌కేర్ ఔట్రీచ్‌ను బలోపేతం చేయడానికి ప్రముఖులు టెలికన్సల్టేషన్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం టెలిమెడిసిన్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించబడింది మరియు నాలెడ్జ్ సిరీస్ ఇప్పుడు నెలవారీ చొరవగా కొనసాగుతుంది

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి రూ.30 వేలు జరిమానా




**- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**
**- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ ఎం. మురళి**

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గజ్వేల్ పట్టణ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ ఎం. మురళి ఆధ్వర్యంలో ఎస్ఐ నిరేష్, సిబ్బంది పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముత్రాజ్‌పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా విచారణ అనంతరం ముగ్గురికి కలిపి రూ.30,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ సీఐ ఎం. మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులతో పాటు ఇతర రోడ్డు వినియోగదారులకు ప్రమాదమని హెచ్చరించారు. నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# రేపటి భవిష్యత్తు రథ సారథులు విద్యార్థులే...



**దుబ్బాక మేజర్ న్యూస్..**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లి లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరియరూ హాజరై ఈ సందర్భాన్ని ఉద్దేశించి చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూరేపటి భవిష్యత్తు రథ సారథులు విద్యార్థులే.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చదువు చెప్పడం ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు అదృష్టకరంగా భావించాలన్నారు. విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అలాగే తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు.అనంతరం చైర్మన్ తన జీవితంలో పాఠశాల కళాశాలలో విద్యను అభ్యసించిన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న గుర్రాల సాయి తేజ జిల్లా స్థాయిలోని నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ సాధించగా అతనిని చైర్మన్ వెంకటయ్య శాలువాతో సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్యతో పాటు సర్పంచ్ జన్నారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# వంటలు నాణ్యతగా వండాలి.. ఇష్టానుసారంగా వండితే సహించేది లేదు




**–జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

వంటలు నాణ్యతగా వండాలని ఇష్టానుసారంగా వండితే సహించేది లేదని జిల్లా కలెక్టర్ కె హైమావతి హెచ్చరించారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిర్యానీ అన్నం, ఆలుగడ్డ టమాటా కూర, సాంబారు లను పరిశీలిస్తూ బిర్యానీ లో ఎలాంటి బిర్యానీ ఆకు, మసాలా కనిపించట్లేదని, సాంబారు నాణ్యత సైతం సరిగ్గా లేదని వంట సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయేలా వండాలని వంట సిబ్బందిని, భోజన ప్రక్రియను ఫుడ్ చెకింగ్ టీచర్ మానిటర్ చెయ్యాలని ఆదేశించారు. అనంతరం ప్రాంగణంలోని బాలికల హాస్టల్ ను సందర్శించారు. అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, బెండకాయ ఫ్రై, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. పాలకూర పప్పు నీళ్లల పలచగా ఉందని మెరుగ్గా చెయ్యాలని హెచ్చరించారు. భోజనం ఎలా ఉందని రోజు రుచిగా ఉంటుందా అని విద్యార్థులను పలకరించారు. డ్రైనేజీ బ్లాక్ అయిందని సిబ్బంది తెలపగా ఇంజనీరింగ్ అధికారులను పంపించి తప్పనిసరిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు రుచికరంగా వండాలి......



## జిల్లా కలెక్టర్.... హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.బిర్యానీ అన్నం, బిర్నిస్ క్యాబేజీ ఆలుగడ్డ టమాటా కూర, సాంబారు లను పరిశీలించారు. బిర్యానీ మరియు సాంబారుల నాణ్యత మెరుగుపరచాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు కూరగాయలు ప్రతిదీ పర్యవేక్షణ చేస్తూ అందరికీ భోజనం సరిపోయేలా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. స్టోర్ రూమ్ సరుకులు తనికి చేస్తూ భద్రంగా స్టోర్ చేసుకోవాలని వంట సిబ్బందికి సూచించారు. డైనింగ్ హాల్, వంట గది పరిసరాలు అపరిశుభ్రంగా ఉందని ఫర్నిచర్ కడిగించి విద్యార్థులు కూర్చుని తినే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశమందిరంలో రోడ్డు రవాణా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించి,ప్రజల్లో రోడ్డు రవాణా పై అవగాహన కల్పించాలన్నారు.జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, బైక్ నడిపేవారు హెల్మెట్ పెట్టుకొని వాహనం నడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్లో 5 రూపాయలకె 1 కిలో టమాట

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మార్కెట్ సంతలో 5 రూపాయల కె 1 కిలోల టమాటాను విక్రయించారు. దీంతో మార్కెట్లో జనాలు ఎగబడి కొనుక్కున్నారు. మటన్,చికెన్ కు ఉన్నంత ధర రైతు పండించిన పంటకు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతన్న ఆరుగాలను శ్రమించి పండించిన పంటకు గిట్టుబడదు రాకపోవడంతో దిగులు చెందుతున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.విద్యార్థుల ఉపాధ్యాయు లుగా వ్యవహరించి తమ బోధనతో అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణ పెంపొందిస్తుందన్నారు ఉపాధ్యాయ వృత్తి విలువలు ఈ కార్యక్రమం ద్వారా బాగా అవగతవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## బైకు దొంగ అరెస్ట్

**అందోల్ మేజర్ న్యూస్ :**

పట్టణంలో బైకు దొంగను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు జోగిపేట సీఐ డి అనిల్ కుమార్ తెలిపారు. గురువారం సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో టూ09ఖీఔ 6122 పల్లే శ్రీకాంత్ కు చెందిన ద్విచక్ర వాహనము పార్కు చేసి తన పనులు ముగించుకొని తిరిగి ఎక్కడికి చేరుకోగా, వాహనం కనిపించలేదని, వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించిన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరపగా అందోల్ గ్రామానికి చెందిన జగదీశ్వర్ సంగారెడ్డి వైపు దొంగలించిన వాహనం తీసుకుని వెళుతుండగా స్థానిక పోలీసులకు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారించగా, నేరం ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. దీంతో నిందితుడికి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై 2 దుర్గయ్య ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

## ఊట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో కంప్యూటర్ల ను ప్రారంభించిన విద్యాధికారి



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య బోధన విధానాలు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, వారి విద్యా స్థాయి గురించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సమర్థవంతంగా బోధించాలని, విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, అవసరమైన సదుపాయాలపై ప్రధానోపాధ్యాయునికి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే విషయాన్ని కూడా ఆయన సమీక్షించారు. అనంతరం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కేజీబీవీ,ఊట్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఎంఈఓ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కవిత, జిల్లా విజిటింగ్ టీం రామకృష్ణ రెడ్డి,జ్యోతి, ఊట్ల ప్రధానోపాధ్యాయులు అమరేశ్వరి, ప్రదీప్,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యవ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సు



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెట్లపోతారంలో విద్యార్థులకు హెటిరో యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య, విద్య, పచ్చదనంపరిశుభ్రత ప్రాముఖ్యత, జీవిత నైపుణ్యాలపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, శారీరకమానసిక ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే "గుడ్ టచ్ బ్యాడ్ టచ్" అంశంపై స్పష్టమైన వివరణ ఇచ్చి, అనుచిత ప్రవర్తనను ఎలా గుర్తించాలి, అలాంటి పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలి వంటి విషయాలను వివరించారు. విద్యార్థులు ధైర్యంగా సమస్యలను తెలియజేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని హెటిరో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం పెంచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పరిశ్రమ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో రైతు వేదికలో తేదీ 27 శుక్రవారం నాడు మధ్యాహ్నము మూడు గంటలకు కళ్యాణ లక్ష్మి మరియు షాదిముభారక్ చెక్కులు పంపిణీ చేయునట్లు వట్పల్లి డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు భూత్కూరు 04,బుడ్డాయిపల్లి 02 ,దుద్యాల 07, కేరూరు 02 , ఖాదిరాబాద్02. మరెల్లి, 0 5, నాగులపల్లి,0 5 ,నిర్జపుల 02,పాలడుగు 04, పల్వట్ల 03, పోతుల బొగుడ 06, షాహెద్ నగర్ 03, ఉసిరిక పల్లి 04,వట్టిపల్లి 05, మొత్తము 54 మంది లబ్ధిదారులకు రూపాయలు ఒక లక్ష 116 చొప్పున, రూపాయలు 54 లక్షల 6.264 /విల చెక్కులు అందజేస్తారు. ఇట్టి కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు ,నాయకులు, లబ్ధిదారులు ,వచ్చి చెక్కులు అందుకొనగలరని, డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర రావు తెలియజేసినారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత

**సంగారెడ్డి మెగా న్యూస్ ప్రతినిధి....**
మిషన్ భగీరథ పరిధిలోసింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులు చేపడుతున్న కారణంగా 27-02-2026 (శుక్రవారం) మరియు 28-02-2026 (శనివారం) తేదీలలో నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో మునిపల్లి, కోహిర్, ఝరాసంఘం , జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్, అమీన్పూర్, పటాన్చెరు మున్సిపాలిటీలు మరియు మండలాల పరిధిలో నీటి సరఫరా నిలిచి పోతుందని ఆమె తెలిపారు.మరమ్మత్తు పనులు పూర్తైన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# ఆలయ భూములు రక్షించాలని ధర్మకర్త విన్నపం



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి శ్రీ ఆదినారాయణ స్వామివారి ఆలయానికి చెందిన దేవస్థానం భూములపై దుండగుల కన్ను పడిందని ఆలయ ధర్మకర్త అల్లాని రామాజీరావు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ఈ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దేవాలయ భూములను రక్షించేందుకు కలెక్టర్, స్థానిక అధికారులకు ఫిర్యాదు చేస్తామని, భూముల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.

# పులి హల్ చల్ వార్తలపై ఫారెస్ట్ అధికారుల విచారణ

**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తుందన్న ప్రచారం జోరుగా కొనసాగుతోంది. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు గురువారం గ్రామస్తులను కలిశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షహీన్ రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎవరు కూడా ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని అటవీ ప్రాంతం వైపు అసలు వెళ్ళకూడదని హెచ్చరించారు. పులి ఆనవాళ్లను గుర్తించినట్లు వెల్లడించారు. పులి సంచారం పై కమిషనర్ తో మాట్లాడి గ్రామంలో చాటింపు వేయాలని సూచించారు. త్వరలోనే పులిని బంధిస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**
గంజాయి విక్రయిస్తుండగా ఇద్దరు వ్యక్తులను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కొల్లూరు అంబేద్కర్ కాలనీలో 2.6 కిలోల గంజాయి శేరిలింగంపల్లి జోన్ ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. అద్దె కారులో మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చి సప్లయ్ చేస్తుండగా మహ్మద్ ఖాన్, ఒవెజ్ అనే వ్యక్తులను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 2.6 కిలోల గంజాయితో పాటు బెలెనో కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ ఖాన్, ఒవెజ్ తో పాటు గంజాయి, కారు, సెల్ ఫోన్లను కొల్లూరు పోలీసులకు అప్పగించారు. కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.